ప్రజాశక్తి

శనివారం 13 డిసెంబర్ 2025

5

అనంతపురం

రుణలక్ష్యాన్ని పూర్తి చేయండి

ఎంపి అంబిక, కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలెక్టర్ ఓ.ఆనంద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి కేటాయించిన రుణ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిస్థాయిలో చేరుకోవాలని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆయా బ్యాంకులు సిఎస్ఆర్ నిధులను ఉపయోగించుకోవాలన్నారు. పీఎంఈజీపీ కింద రూ.20 లక్షలు వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకర్లు వారికి వచ్చిన దరఖాస్తులలో రుణాల మంజూరుకు ఉన్న సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో, శెట్టూరు మండల కేంద్రంలో, దర్గాహొన్నూరు, తదితర అవసరం ఉన్నచోట ఆయా బ్యాంకులు బ్రాంచ్ లను ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పీఎం ముద్ర యోజన (పీఎంఎంవై), పీఎం సూర్యఘర్ యోజన, పీఎంఈజిపి, తదితర కేంద్ర, రాష్ట్ర పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. రుణ లక్ష్యానికి చేరుకోని బ్యాంకర్లు వచ్చే సమావేశం నాటికి పురోగతి రావాలన్నారు. పురోగతి లేని బ్యాంకులకు తమ నుంచి ఎలాంటి సహకారం అందించమన్నారు. సమావేశంలో ఎల్‌డిఎం నరేష్ రెడ్డి, ఆర్‌బిఐ అధికారి రోహిత్ అగర్వాల్, నాబార్డు ఎజిఎం అనురాధతో పాటు వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

ఇంజినీరింగ్ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ఆర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, సమగ్ర శిక్ష, మైనర్ ఇరిగేషన్, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అన్ని ఇంజినీరింగ్ పనుల్లో పురోగతి సాధించాలన్నారు. ఇప్పటికే మంజూరై గ్రౌండ్ చేసిన పనులను నెలలోపు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్ఎల్‌సి ఎస్ఈ సుధాకర్ రావు, ఆర్‌అండ్‌బి ఈఈ రాజగోపాల్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వెంకట్

మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకట్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన వడ్డే వెంకట్ రాష్ట్ర ఆర్థిక, వాణిజ్యపన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీసత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలానికి చెందిన వడ్డే వెంకట్‌ను అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. గ్రంథాలయ సంస్థ అధికారులు పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి పయ్యావులను ఆయన నివాసంలో వెంకట్ కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి నేతలు ఉన్నారు.

పెద్దాసుపత్రి సూపరింటెండెంట్‌గా మల్లీశ్వరి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ మల్లీశ్వరిని నియమిస్తూ వైద్య, విద్య డైరెక్టర్ ప్రభుత్వ కార్యదర్శి సౌరభ్ గౌర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న మల్లీశ్వరిని స్పాస్ విభాగంలో అనంతపురం బదిలీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ సుబ్రహ్మణ్యంను రిలీవ్ చేసి అనస్థీషియా ప్రొఫెసర్‌గా పోస్ట్ చేయనున్నారు.

అంగన్‌వాడీల నిరసనహోరు

కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

- ◆ హామీల అమలు కోరుతూ కలెక్టరేట్ వద్ద ధర్నా
- ◆ జిల్లా నలుమూలల నుంచి తరలొచ్చిన అంగన్‌వాడీలు
- ◆ మాట తప్పితే ఉద్యమం తప్పదంటూ హెచ్చరిక

న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు ఉద్యమబాట పట్టారు. ఎన్నికల హామీలు అమలు చేయాలంటూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి సమస్యలను పరిష్కరించాలంటూ నినదించారు. శుక్రవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. జిల్లా నలమూల నుంచి తరలొచ్చిన వేలాది మంది అంగన్‌వాడీ కార్మికులు, మినీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తే ఉద్యమం తప్పదంటూ వారు హెచ్చరించారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రదర్శనగా వచ్చిన వారు కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో బైటాయించారు. ఎన్నికల హామీలు అమలు చేయాలంటూ నినదించారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.శకుంతల అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి ముత్తుజా, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి అంగన్వాడీ ఉద్యోగులకు రూపాయి కూడా వేతనాలు పెరగలేదన్నారు. ప్రతిపక్షంలో అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా నిలిచిన టిడిపి కూటమి ప్రభుత్వం నేడు వేతనాల పెంపు విషయాన్ని పూర్తిగా పక్కనబెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇదే డిసెంబర్ 12న మహాపోరుకు బీజం పడిన రోజున్నారు. ఆ పోరాటం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పతనంకు నాందిగా మారిందన్నారు. ఆ సమయంలో తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామంటూ గొప్పలు చెప్పి కూటమి నాయకులు నేడు హామీలను విస్మరించడం దుర్మార్గంగా ఉందన్నారు. వేతనాల పెంపు, గ్రాట్యూటీ అమలు, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చే జీవో వంటి హామీల ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. ఉద్యోగులపై రోజు రోజుకూ పని భారం పెరుగుతోందన్నారు. పోషణ ట్రాకర్, బాలసంజీవిని వంటి యాప్స్ పని చేయకపోయినా వాటిని బలవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఫోన్లు పని చేయకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలో అంగన్వాడీ సిబ్బందిపై చోటు చేసుకున్న దాడులు, కొన్ని ప్రాంతాల్లో అక్రమ మెమోలు, రాజకీయ జోక్యాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత ఉద్యమాల ఫలితంగా 4,687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చే జీవో సాధించినప్పటికీ ముఖ్యమైన వేతనాల పెంపు, గ్రాట్యూటీ, యాప్ సమస్యలు ఇంకా పరిష్కరించలేదన్నారు. తాజాగా గుజరాత్ హైకోర్టు అంగన్‌వాడీ వర్కర్లను 3వ తరగతి ఉద్యోగులుగా, హెల్పర్లను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ పే రివిజన్ కమిషన్ (పిఆర్‌సి) ప్రకారం జీతాలు పెంచాలని ఇచ్చిన తీర్పును ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు పెరుగుతున్న పని భారం, యాప్ ఒత్తిళ్లు, ఆరోగ్య సమస్యలు, కొంతమంది అధికారుల ఇబ్బందికర వైఖరి వల్ల ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. అనర్హులకు ప్రమోషన్లు ఇచ్చి అర్హులను వంచించే విధానాన్ని వెంటనే ఆపాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. 1,810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. సుప్రీంకోర్టు గ్రాట్యూటీ తీర్పును తక్షణమే అమలు చేయాలన్నారు. అన్ని యాప్‌లను రద్దు చేసి ఒక్క యాప్ మాత్రమే అమలు చేయాలన్నారు. నాణ్యమైన 5జీ ఫోన్లు ఇవ్వాలన్నారు. సెంటర్ అద్దెలు, వంట గ్యాస్ సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే భారీ స్థాయిలో దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమవుతామని నేతలు స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిసి సమస్యతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి కాత్యాయిని, జిల్లా నాయకులు మేరీ, మహాలక్ష్మి, శంకరమ్మ, గోవిందమ్మ, రేష్మా, గంగా, షాహినా, ధనలక్ష్మి, శ్రీదేవి, అరుణ, రామాంజనమ్మ, శకుంతలమ్మ, పార్వతితో పాటు జిల్లాలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ప్రాణంమీదకు తెచ్చిన ఏజెన్సీ వేధింపులు

సర్వజనాసుపత్రి పారిశుధ్య కార్మికురాలికి గుండెపోటు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తనను విధుల నుంచి తొలగిస్తున్నారంటూ పద్మావతి ఏజెన్సీ నిర్వాహకులు చెప్పడాన్ని జీర్ణించుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన సర్వజనాసుపత్రి పారిశుధ్య కార్మికురాలు ఉపర పద్మావతి గుండెపోటుకు గురైంది. శుక్రవారం సర్వజనాసుపత్రిలో పని చేస్తున్న పద్మావతికి ఏజెన్సీ నిర్వాహకులు యూనిఫాం, ఐడి కార్డు ఇవ్వలేదు. తనను పనుల నుంచి తొలగిస్తారేమో అంటూ ఆందోళనకు గురైన ఆమె గుండెపోటుకు గురైంది. తోటి కార్మికులు ఆమెను సకాలంలో వైద్య చికిత్స అందేలా చూడటంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది. విషయం తెలుసుకున్న సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజా కార్మికురాలు పద్మావతిని పరామర్శించారు. అన్యాయంగా కార్మికులను తొలగిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పద్మావతి ఏజెన్సీ సిబ్బంది సాయి, హరిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-యల్లనూరు

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఇందులో దాదాపు వంద వినతులు రాగా వృద్ధాప్య పింఛన్లు, భూ సమస్యలు, బియ్యం పంపిణీలో అవకతవకలపై ఫిర్యాదు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుపడటం మంచి పద్ధతి కాదన్నారు. తనపేరు వాడుకుని అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారించేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ ముఖ్యనాయకులు, డైరెక్టర్లతో కలిసి ప్రజలతో పాటు కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి సమస్యను ఓపిగ్గా విని సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనంతో ఉండాలన్న ఉద్దేశంతో స్వయంగా వినతులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న, పలు కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు పిఎల్ఎన్.మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి నాయకులు నాయుడమ్మ, దలవాయి రమాదేవి, కాయగూరల శ్రీధర్, చేపల హరి తదితరులు పాల్గొన్నారు.

అభిమానులతో కలిసి అఖండ సినిమా వీక్షణ

టిడిపి నాయకులు, అభిమానులతో కలిసి అఖండ సినిమాను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వీక్షించారు. నందమూరి బాలకృష్ణ అభిమానుల కోసం తన సొంత నిధులతో ప్రత్యేక షోను ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు. అఖండ-2 సినిమాలో బాలకృష్ణ వాడిన కారులో టిడిపి అర్బన్ కార్యాలయం నుంచి శాంతి థియేటర్‌కు ఎమ్మెల్యే స్వయంగా కారు నడిపారు. అక్కడ అభిమానులతో కలిసి సినిమాను వీక్షించారు. సినిమా విజయవంతం కావడంతో త్రిశూలం చేతబట్టుకుని అభిమానులతో కలిసి సంబరాలు చేసుకున్నారు.



థియేటర్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

రూ.23కోట్ల అవినీతి నిగ్గు తేలుస్తాం

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్

ప్రజాశకి-అనంతపురం కార్పొరేషన్

సమావేశంలో మాట్లాడుతున్న కె.పట్టాభిరామ్

గత ప్రభుత్వ హయాంలో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కంపోస్ట్ యార్డ్‌లో రూ.23కోట్ల వ్యయంతో చేపట్టిన బయోమైనింగ్ టెండర్ల వ్యవహారంపై సమగ్ర విచారణ చేసి అవినీతి నిగ్గు తేలుస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కలిసి మాట్లాడారు. మూడున్నర లక్షల టన్నుల వ్యర్థాలను బయోమైనింగ్ చేయడానికి నిర్వహించిన రూ.23 కోట్ల టెండర్ల పనులపై విచారణ జరుగుతోందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ప్రసాద్ చొరవతో రూ.12కోట్ల వ్యయంతో కంపోస్ట్ యార్డులో బయోమైనింగ్ పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పనులు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిగ్మా కంపెనీని ఆదేశించామన్నారు. జనవరి నెలాఖరు నాటికి మున్సిపల్ కార్పొరేషన్‌లో నడుపుతున్న చెత్త ట్రాక్టర్లను పూర్తిగా తొలగిస్తామన్నారు. వాటి స్థానంలో 62 ఈ వెహికల్స్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడానికి స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరుపతిలోని పరకామణిలో పాడు పనులు చేసిన వ్యక్తి తాను చేసిన పనులకు పశ్చాత్తాపం కూడా చెందకపోవడం విచారకరం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల సందర్శన సమయంలో దేవునిపై విశ్వాసాన్ని ప్రకటించేందుకు డిక్లరేషన్‌పై సంతకం చేయకపోవడం ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు.

కార్పొరేషన్‌లో సమీక్ష

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది శానిటరీ ఇన్స్‌పెక్టర్లతో పట్టాభిరామ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీలు, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించేలోగా ఆయా పట్టణాల్లో కంపోస్ట్ యార్డ్ బయోమైనింగ్ పనులు పూర్తిచేసి ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాల్సుందన్నారు. జనవరి నెలాఖరు నాటికి ప్రస్తుత చెత్త ట్రాక్టర్లను తొలగించి వాటి స్థానంలో 62 ఎలక్ట్రానిక్ వాహనాలను అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయిస్తామన్నారు. జనవరి నెలాఖరు నాటికి బయోమైనింగ్ పనులు పూర్తి చేయాలని ఇప్పటికే జిగ్మా కంపెనీ ప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బయోమైనింగ్ పూర్తి చేసి ఆ ప్రాంతంలో పచ్చదనం పెంచాలన్నారు. కుక్కల నియంత్రణకు డిస్పెన్సరీ కంపోస్ట్ యార్డులో ఉన్నందున ఆ స్థలానికి హద్దులు గుర్తించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఈ పబ్లిక్ హెల్త్ రామ్మోహన్ రెడ్డి, ఆర్‌డిఎంఎ నాగరాజు, ఈఈ షాకీర్, ఈఈ పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, జిగ్మా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ దుర్మార్గం

15న అనంతపురంలో భారీ బైక్ ర్యాలీ

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు దళారీ అవతారం ఎత్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించేందుకు పూనుకోవడం బాధాకరమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా శింగనమల నియోజకవర్గంలో సేకరించిన సంతకాల ప్రతులను వైసిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ యజ్ఞంలా కొనసాగిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈనెల 15న వైసిపి జిల్లా కార్యాలయం నుంచి ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మార్కెట్ మీదుగా బుక్కరాయసముద్రంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, వైసీపీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కోటి సంతకాల ప్రతులను అనంత వెంకటరామిరెడ్డికి అందజేస్తున్న శైలజానాథ్

విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి

జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

ఎంతో విశిష్టమైన జెఎన్‌టియు ఒటిపిఆర్ఐలో సీటు సాధించిన విద్యార్థులు చక్కగా చదువుకుని అన్ని నైపుణ్యాలను పెంచుకోవాలని జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జెఎన్‌టియు అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ కళాశాల ఆవరణంలో సంస్థ సంచాలకులు జివి సుబ్బారెడ్డి అధ్యక్షతన నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఒటిపిఆర్ఐ కళాశాలలో ప్రవేశం పొందడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ అవకాశాన్ని నూతన విద్యార్థులందరూ ఎంతో చక్కగా ఉపయోగించుకుంటూ నైపుణ్యాలను పెంచుకుని మంచి పరిశోధనలు చేస్తూ పేరెన్నికగన్న జర్నల్స్‌లో ప్రచురణలు చేయాలని సూచించారు. సంస్థ సంచాలకులు జివి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో బోధించే అంశాల అధ్యయనమే కాకుండా వివిధ రకాల కోర్సులను ఆన్‌లైన్ ద్వారా నేర్చుకుంటూ తమ ఉద్యోగ జీవితాలకు బలమైన పునాదులు నిర్మించుకోవాలని కోరారు. అనంతరం వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు

కాసులు కురిపిస్తున్న భూ సమస్యలు..!

ఏళ్లు గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలు-ఆందోళన చెందుతున్న అన్నదాతలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండల వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న రెవెన్యూ సమస్యలు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎందుకంటే ఏళ్ల తరబడి ఉంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. దీనికితోడు సమస్యల పరిష్కారం కాకపోవడానికి రెవెన్యూ అధికారులకు కూడా మరో కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. కొంతమంది రాజకీయ నాయకులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై రెవెన్యూ రికార్డులను తారుమారు చేస్తూ సమస్యలు సృష్టించి రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ సంపాదన, రాజకీయ నాయకుల మెప్పుకోసం అడ్డదారిలో పనులు చేయడంలో రెవెన్యూ అధికారులే కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఎంత పెద్ద కేసైనా కొన్ని రోజుల్లో న్యాయం పొందవచ్చుగానీ, రెవెన్యూ అధికారులతో మాత్రం న్యాయం పొందలేమని అంటున్నారు. రెవెన్యూ అధికారులు చేస్తున్న మోసాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించకపోవడంతో తాము ఏం చేసినా పట్టించుకునే వారు లేరన్న ధైర్యంతో రికార్డులు తారుమారు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకుని రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు.

ఎపి ఎన్జీవో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుత్తి

ఎపి నాన్ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ గుత్తి తాలూకా నూతన కార్యవర్గం ఎన్నికైంది. శుక్రవారం పట్టణంలోని ఏపీ ఎన్జీఓ భవనంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓల అసోసియేషన్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి లింగమేష్ ఎన్నికల అధికారిగా, జిల్లా కోశాధికారి ఎ.ప్రవీణ్‌కుమార్ సహాయ ఎన్నికల అధికారిగా, మహిళా విభాగం ఛైర్‌పర్సన్ ఎస్.జమీలా బేగం ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. నామినేషన్లు స్వీకరించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ ఎన్జీఓల అసోసియేషన్ గుత్తి తాలూకా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, కార్యదర్శి సి.సతీష్ కుమార్, కోశాధికారి టి.సురేంద్ర, అసోసియేట్ అధ్యక్షుడు కె.కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులు డి.అరుణ్ కుమార్, ఎస్.రామకృష్ణ, వి.రాఘవేంద్ర, సంయుక్త కార్యదర్శులు

ఎన్‌జీఒ నూతన సభ్యులతో అతిథులు

టి.గంగాధర్,ఎన్.శీనప్ప, డి.మంజునాథ యాదవ్, బి. సువర్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని పూలమాలలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, డి.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలను కాపాడుకుందాం

ప్రజాశక్తి-పామిడి

ప్రయివేటీకరణ కాకుండా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకుందామని వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలో సేకరించిన కోటి సంతకాలను శుక్రవారం మండల కేంద్రం నుంచి బైకు ర్యాలీగా జిల్లా పార్టీ కార్యాలయానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్



సంతకాల ప్రతులతో ర్యాలీగా వెళ్తున్న వైసిపి నాయకులు

నాగూరు ఈశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు పాలెం నారాయణరెడ్డి, పార్వతీశరెడ్డి, బొల్లు వెంకట్రామిరెడ్డి, రామకృష్ణానాయక్, రామిరెడ్డి, నాగేష్‌రెడ్డి, మీసాల రామచంద్ర, బాలకృష్ణ, సుధాకర్, తుల్లాబాయి, శివ రాథోడ్, అబ్బులోమ్, రజాక్, సుధాకర్, కొండాపురం ఖాసీం, అనుంపల్లి సూరి, కొండాపురం రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ యోగా ఛాంపియన్‌షిప్ ప్రారంభం

మాట్లాడుతున్న పల్లె వెంకట కృష్ణకిషోర్

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక ఆలమూరు రోడ్డులోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 6వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ యోగాసన ఛాంపియన్‌షిప్-2025 ఘనంగా ప్రారంభమైంది. ఛాంపియన్‌షిప్‌ను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాధిక, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, పివికెకె కళాశాల ఛైర్మన్ పల్లె వెంకట్ కృష్ణకిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ కృష్ణకిషోర్ మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల యువతకు శారీరకంగా, మానసికంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ అబ్జర్వర్ నాగేంద్ర, తేజ ఇనిస్టిట్యూట్ నుంచి ఆదర్శ్, ఎంజి మొబైల్స్ డైరెక్టర్ సోమనాథ, యోగాసన భారత్ అబ్జర్వర్ నంద కృపాకర్, జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ మారుతీప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దివాకర్, ట్రెజరర్ అంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ వెంకట్, సభ్యులు పుల్లయ్య, తారక్, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో కందుల కొనుగోలు

అనంతపురం : జిల్లాలో రైతులు పండించిన కందిపంటను క్వింటా రూ.8వేల చొప్పున కొనుగోలు చేయనున్నట్లు ఎపి మార్క్‌ఫెడ్ మేనేజర్ పిఎం.పెన్నేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE COURT OF III ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT NANDYAL
O.S.19/2025
City Union Bank Limited, Nandyal Branch Rep., by its Authorized Officer, Nandyal ...Plaintiff
V/S
1. Shaik Imam Hussain
2. Mohammed Imran
3. Dodduvula Harish Chandra Reddy
4. M/s. Samrat Rural Warehouse, Deebaguntla a Proprietary Concern S. Habeeba
5. G. Bala Subramanyam, Sub Registrar, Nandyal Now working as Sub Registrar, Sirvel. ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.2 & 3

D2. అడ్రస్
Mohammed Imran,S/o Abdul Khadar, Ex. Branch Manager, City Union Bank Limited, Nandyal town and District

D3. అడ్రస్
Dodduvula Harish Chandra Reddy, S/o. Malleswara Reddy, H.No.8/32A, Gandhi Nagar, Talupula ward, Anantapur town and District

Take notice that the plaintif 's bank has filed the above suit against you and others for cancellation of the fraudulent, collusive registered discharge. receipt bearing Document No.3006/2018 dated 12-03-2018 and also for cancellation of subsequent registered sale deed bearing Document No.3689/2022 dated 29-03-2022 and for permanent injunction and the said case posted on 29-12-2025 for making your appearance. In case of default in appearing on 29-12-2025 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది: 29-12-2025

ఇట్లు
M. Siva Sankara Reddy
Advocate,
Nandyal

బహిరంగ పత్రిక ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది కి తెలియజేయడం ఏమనగా మా క్షక్షి దారుణైన గుత్తా కొండయ్య S/o ఆదినారాయణ, D.No.4-15-B, చిన్న పల్లె గ్రామం, తాడిపత్రి మండలం అనంతపురము జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి తరుపున తెలియజేయడం ఏమనగా, లోగడ చిన్నపల్లి గ్రామం తాడిపత్రి మండలం, అనంతపురము జిల్లా నివాసి అయిన లేట్ గుత్తా వెంకటనారాయణ భార్య గుత్తా సావిత్రమ్మ తనకు 12-06 -2025 వీలునామ వ్రాయించి వున్నది అని, ఆమె 16-06-2025 తేదిన మరణించింది,ఆమె వ్రాయించిన వీలు నామ ప్రకారము తనకు, ఎలాంటి సంతానము లేదనియు తన వృద్యాప్యము నందు తనను సంరక్షించినందున, తన భర్త అన్నగారి మనవడు గుత్తా కొండయ్యకు తన భర్త మరణించిన తర్వాత తన పేరున వున్నా క్రింది షెడ్యులు ధాఖల స్థిరాస్థి ని ప్రస్తుతము గుత్తా సావిత్రమ్మ పేరుపైన వున్నా అన్ని రెవెన్యు రికార్డులును గుత్తా కొండయ్య పేరున మార్పు చేయమని రెవెన్యు ఆఫీసు నందు అర్జీ దాఖలు చేసి యున్నాడు. పై అర్జీ పై ఎవరికైనా అభ్యంతరములున్న యడల ఈ ప్రకటన వెలువడిన పది రోజులల్లో అభ్యంతరములను క్రింది ఆఫీసు నందు తెలుపకోనవచ్చును.

షెడ్యూలు
అనంతపురము జిల్లా, ఆర్.డి, తాడిపత్రి సబ్, ఆర్.డి, తాడిపత్రి మండలం, పెద్దపొలమడ గ్రామం, పంచాయితీ పెద్దపొలమడ గ్రామ పొలం.

సర్వే నెంబరు	యు.- Ac.cen
1)825	2.67
2)826	2.60
3)835-F	1.53
4)1218-2	0.60
5)1219	3.83
వెరశి	11-23 4.536 హెక్టార్లు,

6)కల్లం దొడ్లు, మరియు ఇల్లు

క్షక్షిదారుని న్యాయవాదులు
సి.రమేష్‌నాథ రెడ్డి, సెల్.9849592308
కె.శంకర్ రెడ్డి, సెల్: 9440699596
శ్రీరాము నిలయము, ఐగ్గయ్య, కంపొండు, తాడిపత్రి

పంచాయతీ కార్మికులకు ప్రభుత్వమే వేతనాలివ్వాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని గణేనాయక్ భవన్‌లోని సిఐటియు కార్యాలయంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలు పరిశుభ్రంగా ఉన్నాయంటే కార్మికుల శ్రమ వల్లే అన్నారు. అలాంటి కార్మికులు ఏళ్లుగా పని చేస్తున్నా నేటికీ కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు లేవన్నారు. కనీసం కార్మికులు చనిపోతే అంతక్రియలకు డబ్బులు ఇచ్చే వారు కూడా లేరన్నారు. రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాస్తోందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో వేగంగా అమలు చేసేందుకు పూనుకుందన్నారు. కేరళ ప్రభుత్వం తరహాలో అసెంబ్లీలో లేబర్ కోడ్లు రద్దు చేసేందుకు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా గోపాల్, నూతన అధ్యక్షులుగా మధు, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, కోశాధికారిగా నూర్‌బాషా, ఉపాధ్యక్షులు

పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య

సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య

గా వీరాంజి, ఎర్రినాగప్ప, స్వామి, నాగభూషణ, ఆది, కుళ్లాయమ్మ, సహాయ కార్యదర్శులుగా బాలాజీనాయక్, రామకృష్ణ, పెద్దన్న, నల్లప్ప, సంధ్యాబాయి, కమిటీ సభ్యులుగా మూర్తి, నాగేంద్ర, సుబ్రమణ్యం, పవిత్ర, పవన్‌కళ్యాణ్, ఆదినారాయణ, నారాయణ స్వామి, నాగరాజు, నారాయణస్వామి, ఆదెప్ప, వీరాంజి, కదిరయ్య, సుధాకర్, నాగమణి, శంకర్‌నాయక్, నల్లప్ప ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్‌వి.నాయుడు, జిల్లా కోశాధికారి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు మన్నిల రామాంజనేయులు

పిల్లలకు పోషకాహారం అందించాలి

ప్రజాశక్తి-పామిడి

అంగన్వాడీలు, పాఠశాలల్లోని విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు పలు రేషన్ దుకాణాలు, పాఠశాలలను పరిశీలించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని 5వ నెంబర్ రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. తర్వాత ఎపి మోడల్ స్కూల్, హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, నాగిరెడ్డి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చౌకధాన్య డిపోలో బియ్యం, జొన్నలు, రాగులు, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో డీఎస్ఓ వెంకటే

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి

రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి

శ్వర్లు, తూనికలు, కొలతల శాఖ ఇన్స్‌పెక్టర్ శంకర్, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తస్లీమ్, గుత్తి డివైఇఒ మల్లారెడ్డి, ఎంఇఒలు జయానాయక్, సత్యనారాయణ, డీఎస్ఓ కార్యాలయ డిటి లక్ష్మీదేవి, పామిడి సిఎస్ డిటి కంబక్క, ఎద్దులపల్లి వైద్యాధికారి సుధాకర్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి స్టోర్ గదిలో ఉన్న బియ్యాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని హెచ్ఎం. సుంకన్నకు ఆదేశించారు. అనంతరం మండలంలోని రజాపురం గ్రామం వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించారు.

బేబీ కిట్లు అందజేత

ప్రజాశక్తి-గుత్తి

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ తనయుడు, టిడిపి మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజును పురస్కరించుకుని గుత్తి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కె.చికెన్ శీనాయాదవ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని గర్భిణులు, బాలింతలకు బేబీ కిట్లతో పాటు బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి బి.మారుతీప్రసాద్, నాయకులు జిబి. పవన్ కుమార్ యాదవ్, కోనంకి కృష్ణ, న్యాయవాది సోము, ఈరన్న గౌడ్, రసూల్, కె.సునీత, మురళి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులకు బేబీ కిట్లు పంపిణీ చేశారు. ముందుగా కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మనోప్రియ

ప్రజాశక్తి-అనంతపురం

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ ట్రైనర్, స్పీకర్ మనోప్రియ శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఓ.ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తాను తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ పీటీసీలో పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు మనోప్రియ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో భాగంగానే అనంతపురం జిల్లాలో కూడా సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించేందుకు వాలంటీర్‌తో కలిసి సేవ చేసేందుకు వచ్చానని వివరించారు.

జూడో క్రీడాకారులకు అభినందనలు

పజాశక్తి-శెట్టూరు

డివిజినల్ స్థాయి జూడో లీగ్ మ్యాచ్‌లో రాణించిన శెట్టూరు మండలం మాకొడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఇన్నినిటీ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బద్దేనాయక్ శుక్రవారం అభినందించారు. ఇటీవల బెళుగుప్ప మండలంలోని వెంకటాద్రిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జూడో పోటీల్లో మాకొడికి విద్యార్థులు ప్రతిభ కనబరిచి దాదాపు 13 పథకాలు సాధించారు. ఆయా విద్యార్థులను ఉపాధ్యాయులు ఉమాపతి, నాగిరెడ్డి, ఓబులేసు, ఉషారాణి, తదితరులు అభినందించారు.

వరిధాన్యాన్ని కొనుగోలు చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

కొనుగోలు కేంద్రంలో మండలంలో రైతులు పండించిన అన్ని రకాల వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో ఎక్కువగా సోనా మసూరి, నెల్లూరు సోనా, ఆరున్నర, 64 రకం వరిధాన్ని పండిస్తున్నారు. అయితే కొనుగోలు కేంద్రంలో కేవలం సోనామసూరి రకాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో మిగతా రకాలు సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం స్పందించి అన్ని రకాల వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

విత్తనకాయలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కంబదూరు

కంబదూరు మండలానికి మంజూరైన వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంబదూరు మండలానికి రబీ సీజన్‌కు సంబంధించి కె-6 రకం వేరుశెనగ విత్తన కాయలు 500 క్వింటాళ్లు, టిసిజిఎస్ రకం పంద క్వింటాళ్ల కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు మీ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

జగన్‌ను కలిసిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు సి.రాధాయాదవ్

ప్రజాశక్తి-గుత్తి

మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్‌ను శుక్రవారం తాడేపల్లిలోని కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధాయాదవ్ కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేశారు. తర్వాత జిల్లాలో నెలకొన్న సమస్యలను జగన్‌ను దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల గెలుపునకు చర్యలు తీసుకుంటామన్నారు.



జగన్‌కు బొకే అందజేస్తున్న చంద్రగిరి రాధాయాదవ్

ఉచిత వైద్యసేవలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్యసేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎం.రమ్య చెప్పారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదంపై ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ పని చేసే చోటు ఉద్యోగంలో, ప్రజల వద్ద ఆరోగ్య సంరక్షణ ఎలా చేపట్టాలి, వ్యాధులు, ప్రమాదాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అందుకు ప్రభుత్వం వైద్యశాఖ ద్వారా అందించే ఉచిత వైద్య, ఆరోగ్య సేవలు మొదలైన వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనేందుకు న్యాయపరంగా రక్షణ కల్పించే చట్టాలు ఉన్నాయన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నివారణకు స్థానిక స్వచ్ఛంద సంస్థ మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ చేస్తున్న సేవలు

సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రమ్య

ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ నాగప్రభ, ప్రాంతీయ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ నీలకంఠ, అకౌంటెంట్ లోకేష్, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, అవుట్ రీచ్ వర్కర్స్, పీర్ గ్రూప్ ఎడ్యుకేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధిపై ప్రణాళిక

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మహిళా సంఘంలోని సభ్యులు అభివృద్ధితోపాటు ఐదేళ్లలో ప్రణాళికను రూపొందించేందుకు మండల కేంద్రంలోని శ్రీచైతన్య మండల సమాఖ్యలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్య సాధనలో ఎదురవుతున్న ఆటంకాలు, అడ్డంకులు గుర్తించి అధిరోహించడానికి రాబోయే ఐదేళ్లలో గ్రామైక్య సంఘాల్లో చేపట్టబోయే జీవనోపాదులు, వ్యవసాయం, పాడి, విద్యా, శిక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రత, తదితర అంభాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎఒ అనితాదేవి, ఎల్‌సి ఓబులేసు, సీసీ ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, పుల్లారెడ్డి, ఇందిరమ్మ, అన్నపూర్ణమ్మ, ఎంఎస్ఎలు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నాలుగు రోజులుగా కుళ్లాయిస్వామి మండల సమాఖ్యలో నిర్వహిస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎపిఎం తిప్పమ్మ, మండల సమైక్య సిబ్బంది, గ్రామ సంఘం లీడర్లు పాల్గొన్నారు.

సజావుగా మండల సమావేశం

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జి.విశాలాక్షి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఈ సందర్భంగా రెండేళ్లుగా గౌరవ వేతనాలు ఇవ్వలేదని ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తెచ్చారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ ఎంసి.లాలెప్ప అన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలని ఎంపీటీసీ చిన్న ఈరన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్.తిరుపాలమ్మ, సర్పంచిలు అప్పా వెంకటేష్, పి.భరత్ కుమార్,కె.రమేష్ నాయుడు, ఆర్.గురు మస్తాన్,పాపన్న, వాసుదేవ రెడ్డి, ఎంపీటీసీ ఎం.ధనుంజయ, మండల కో ఆప్షన్ సభ్యుడు కాశీం, ఎంఇఒ బి.రవికుమార్, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ డి.అశ్విని కుమారి, ట్రాన్స్ కో ఎఇ కె.మధుసూదన్ రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

వైసీపీ కమిటీ ఎన్నిక

బెలుగుప్ప : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎంపీ.మోహన్, యువజన విభాగం అధ్యక్షుడిగా వి.ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్, రైతు విభాగం అధ్యక్షులుగా ఎస్.లక్ష్మానాయక్, ఉపాధ్యక్షుడిగా కె.ఆదినారాయణ, మహిళా విభాగం అధ్యక్షులుగా వి.యశోద, ఉపాధ్యక్షురాలుగా ఎం.సునీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పెద్దన్న, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, మాజీ సర్పంచు తిమ్మప్ప, భీమిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెలా 12న పునరావాస శిబిరం

ప్రజాశక్తి-కూడేరు

మండలంలోని గొటుకూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లెప్రసీ కాలనీలో ప్రతినెలా 12వ తేదీ అంగవైకల్య నివారణ పునరావాస శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు మండల వైద్యాధికారిని ఉషారాణి తెలిపారు. ఈమేరకు శుక్రవారం లెప్రసీ కాలనీలో పునరావాస శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డిపిఎంఒ,ఎపి మరియదాస్, హెల్త్ సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పి కుమారి, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, బి.చంద్రకళ, టి.వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పుట్లూరు : మండల కేంద్రం సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా రికార్డులు సరిగా లేని, హెల్మెట్ లేని వాహనాలకు అపరాధ రుసం విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బెళుగుప్ప : జోనల్ లెవెల్ జూడో లీగ్ పోటీల్లో మండలంలోని వెంకటాద్రిపల్లి పాఠశాల విద్యార్థులు 8 బంగారు పకతాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ శిరీష తెలిపారు. ఈమేరకు ఆయా విద్యార్థులను ఉపాధ్యాయులు వివేకానంద, రామకృష్ణనాయుడు, వెంకటేశ్వర్లు, పీడీలు రాఘవేంద్ర, శ్రీనివాస్, కోట, శిరీష, తదితరులు అభినందించారు.

మళ్లీ సర్వసభ్య సమావేశం వాయిదా

పుట్లూరు : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి అధ్యక్షతన నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో రెండవ రోజు శుక్రవారం కూడా వాయిదా పడినట్లు ఎంపిడిఒ ఆలివేలమ్మ ప్రకటనలో తెలిపారు. మళ్లీ ఎప్పుడు సమావేశం నిర్వహించేదీ త్వరలో చెబుతామని తెలిపారు.

టిడిపి మండల అధ్యక్షుడికి సన్మానం

శింగనమల : టిడిపి మండల అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గోరంట్ల మారుతీనాయుడును పి.జలాలపురం టిడిపి మాజీ ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు ఎన్.ఆదినారాయణ దంపతులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఉన్న మారుతీనాయుడు స్వగృహంలో శాలువా కప్పి పండ్లు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రాజు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

అనంతపురం : నగరంలోని గుత్తి రోడ్డులోని మాంటిస్సోరి పాఠశాలలో కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎంవిఐ సునీల్‌కుమార్ రోడ్డు ట్రాఫిక్ సూచనలను, హెల్మెట్ ధరించడం, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌సిసి క్యాంపు

శింగనమల : సామాజిక సేవలో భాగంగా ఎస్ఆర్ఐటి కళాశాల ఎన్ఎస్ఎస్-1 ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్న మట్లగొంది గ్రామంలో ఏర్పాటు చేసిన క్యాంపు శుక్రవారం ముగిసింది. ఇందులో భాగంగా ఎన్ఎస్